# జమ్మిగడ్డను ప్రత్యేక డివిజన్‌గా ప్రకటించాలి



## – జమ్మిగడ్డ వాసుల రిలే నిరాహార దీక్ష...

**ఏఎస్ రావునగర్, డిసెంబర్ 13, (తెలంగాణ దిశ)** :కాప్రా సర్కిల్ పరిధిలోని జమ్మిగడ్డను ప్రత్యేక డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ జమ్మిగడ్డ వాసులు రిలే నిరాహార దీక్షకు దిగారు. జమ్మిగడ్డ ప్రాంతంలో ప్రస్తుతం 20 వేలకు పైగా ఓటర్లు ఉండగా, దాదాపు 40 వేల మంది జనాభా నివసిస్తున్నారని దీక్షకారులు తెలిపారు. ఇంత పెద్ద జనాభా ఉన్నప్పటికీ మౌలిక వసతులు, పరిపాలనా సేవలు సరైనస్థాయిలో అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జనాభా పెరుగుదలతో పాటు కాలనీల విస్తరణ వేగంగా జరుగుతున్నప్పటికీ, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలు తగినంతగా అభివృద్ధి చెందలేదని పేర్కొన్నారు. చిన్న సమస్యకైనా సంబంధిత అధికారులను ఆశ్రయించాల్సి వస్తోందని, ఫిర్యాదులు చేసినా పరిష్కారం ఆలస్యం అవుతుందని కాలనీ వాసులు ఆరోపించారు. పరిపాలనా పరంగా జమ్మిగడ్డను మరో డివిజన్‌పై ఆధారపడి ఉంచడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదని తెలిపారు. ప్రస్తుతంఉన్న పరిస్థితుల్లో ప్రత్యేక డివిజన్ హోదా కల్పిస్తే పరిపాలన ప్రజలకు మరింత చేరువ అవుతుందని, సమస్యల పరిష్కారం వేగవంతమవుతుందని దీక్షకారులు అభిప్రాయపడ్డారు. ప్రత్యేక డివిజన్‌గా ఏర్పాటయితే ప్రత్యేక కార్పొరేటర్, కార్యాలయ సిబ్బంది అందుబాటులోకి రావడంతో అభివృద్ధి పనులు సమర్థవంతంగా జరిగే అవకాశముందని వారు చెప్పారు. దీని వల్ల జమ్మిగడ్డ ప్రాంతం సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనితమ డిమాండ్‌ను ఏకస్వరంగా వినిపించారు. జమ్మిగడ్డను ప్రత్యేక డివిజన్‌గా ప్రకటించాలంటూ నినాదాలు చేస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చారు. ప్రజల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి జమ్మిగడ్డను ప్రత్యేక డివిజన్‌గా ప్రకటించాలని వాసులు గట్టిగా డిమాండ్ చేశారు.




## స్వర్గీయ మన్నె సుబ్రమణ్యం పేరున ట్రస్టు ఏర్పాటు...

### - ప్రముఖ పారిశ్రామికవేత్త స్వర్గీయ మన్నె సుబ్రమణ్యంకు ఘనంగా నివాళులు







**కీసర,డిసెంబర్ 13,(తెలంగాణ దిశ)**: ఎంపవర్ ఇండస్ట్రీస్ ఎండి స్వర్గీయ మన్నె సుబ్రమణ్యం సంవత్సరికం సందర్భంగా బోగారంలోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో పలువురు ప్రముఖులు హాజరై ఘనంగా నివాళులర్పించారు. సంవత్సరీకం సందర్భంగా ఆయన కుమారుడు మన్నె నాగ ఫణీంద్ర ఏర్పాటు చేసిన సంతాప సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ సుబ్రమణ్యం మానవత్వానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా స్వర్గీయ మన్నె సుబ్రమణ్యం పేరున సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు "మన్నె సుబ్రమణ్యం ట్రస్టు"ను ఏర్పాటు చేస్తున్నట్లు మన్నె సుబ్రహ్మణ్యంకు సన్నిహిత స్నేహితుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా తన వంతుగా ట్రస్టుకు సింగిరెడ్డిసోమశేఖర్ రెడ్డి రూ. 10లక్షలు, కందాడి హనుమంతరెడ్డి రూ. 2లక్షలతోపాటు మరి కొంతమంది విరాళాలు ప్రకటించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవు డుగా సుబ్రమణ్యం ఎంతోమందికి సహాయ సహకారాలుఅందించాలని కొనియాడారు. ముఖ్యంగా నిరుపేదలకు ఆపన్నహస్తం అందించిన మహానుబావుడన్నారు. నమ్మిన వారికి అండగా నిలిచే నిజమైన స్నేహితుడని కొనియాడారు. చిన్నా పెద్దా అనేతేడా లేకుండా అందరిని ఆప్యాయంగా పలకరించే ఆప్త మిత్రుడు సుబ్రమణ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి, కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, టిజికె మూర్తి, మాజీ కౌన్సిలర్ గడ్డమీది రాములు యాదవ్,నీరుకొండ సతీష్ బాబు, పారిశ్రామిక వేత్తలు పోలేపల్లి కొండల రావు, చనుమోలు నాగభూషణం, గొట్టిపాటి వెంకటేశ్వరావు, నాగరాజు, ప్రబంధకం కిషోర్, హరీష్, వల్లూరి నాగేశ్వరావు, బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు కనుకుల రజనీకాంత్ రెడ్డి, సుబ్రహ్మణ్యం వాళ్ళ అల్లుడు వెంకటేష్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## కుషాయిగూడ అంటేనే ఈ ప్రాంతంలో ఒక బ్రాండ్






**కుషాయిగూడ, డిసెంబర్ 13, (తెలంగాణ దిశ)** :జిహెచ్ఎంసి నూతనంగా ఏర్పాటు చేస్తున్న డివిజన్ లలో భాగంగా కుషాయిగూడ అని కాకుండా చక్రీపురం అని పేరు పెట్టి కొత్త డివిజన్ ఏర్పాటు చేయడం చాలా అన్యాయమని జమ్మిగడ్డ బిజెఆర్ కాలనీ అధ్యక్షులు ఎస్ఎ. రహీమ్ అన్నారు. కుషాయిగూడ అనే ఊరు శతాబ్దాలుగా ఉందన్నారు. కుషాయిగూడలో ఈసీఐఎల్ కంపెనీ,టీఐఎఫ్ఆర్ తో పాటు కుషాయిగూడ పేరు మీదనే 1967లో ఇండస్ట్రియల్ ఏరియా ఏర్పడిందన్నారు. కుషాయిగూడ పేరు మీదనే పోలీస్ స్టేషన్ కూడా 70 వ దశకంలో ఏర్పాటుచేసిన విషయాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా కుషాయిగూడ బస్ స్టాప్ ప్రాంతంలో ఏర్పడిందన్నారు. కుషాయిగూడ పేరు మీదనే 1986 లో బస్ డిపో ఏర్పడిందన్నారు. కుషాయిగూడ పేరు మీదనే విద్యుత్తువిద్యుత్తు సబ్ స్టేషన్ సైతం ఉందన్నారు. కుషాయిగూడ పేరు మీదే జమ్మిగడ్డ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉందన్నారు. ఈ చుట్టూ ప్రక్కల ప్రాంతాల్లో పెద్ద ఊరుకూడా ఇదేనన్నారు. కుషాయిగూడ గ్రామ పంచాయతీ నుండే గత కాలంలో సర్పంచులు కూడాఉండే వారన్నారు. నగరీకరణలో భాగంగా మున్సిపాలిటీ ఏర్పడ పృడు కూడా కుషాయిగూడ పేరు మీద కౌన్సిలర్ ఉండేవారన్నారు. గతంలోనే జిహెచ్ ఎంసిలో కలిపినప్పుడు కుషాయిగూడ పేరు మీద ఒక డివిజన్ ఏర్పాటు చేయాలన్నారు. కుషాయిగూడ లో ఒక భాగమై చిన్నకాలనీఅయిన చక్రిపురం పేరుపై డివిజన్ ఏర్పాటు చేయడం చా లా అన్యాయమన్నారు. ఇప్పటికైనా అధికారులు పునరాలోచన చేసి చక్రిపురం పేరు మార్చి కుషాయిగూడ పేరుతో డివిజన్ ఏర్పాటు చేయాలని ఆయనకోరారు. కుషాయిగూడ అంటేనే ఉభయ రాష్ట్రాలలో కూడా గుర్తుపడతారని, దీంతో కుషాయిగూడ ఎంత ప్రాచుర్యంలో ఉందో అర్థం చేసుకోవచ్చునని అన్నారు. ఈ విషయంలో అన్ని పార్టీల వారు కుషాయి గూడ ప్రాంత కాలనీ వెలేఫేర్ అసోసియేషన్ సభ్యులు, ప్రజలు అందరూ కూడా తమ తమ మద్దతు ప్రకటించి కుషాయిగూడ పేరు మీదనే డివిజన్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.










## మొగలి సునీత రావుకు ప్రత్యేక బ్లాక్ జాకెట్ అందజేత



**న్యూఢిల్లీ, డిసెంబర్ 13, (తెలంగాణ దిశ):** ఢిల్లీలో శనివారం జరిగిన ఓట్ చోర్ గద్ది చోడ్ ప్రాథమిక వ్యవస్థాపక మీటింగ్ కార్యక్రమానికి దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళా కాంగ్రెస్ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా దేశంలోనే అత్యధిక సభ్యత్వాలు చేసిన తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావుకు ప్రత్యేక బ్లాక్ జాకెట్ ను అందజేశారు. మహిళా కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు లక్ష 16వేల పైచిలుకు సభ్యత్వాలు సాధించి దేశంలో మొదటి స్థానంలో నిలిచింది. దీనిని గుర్తిస్తూ జాతీయ ఆఫీస్ బేరర్స్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షురాలు మొగలి సునీత రావుకు ప్రత్యేక బ్లాక్ జాకెట్ అందించారు. మహిళా కాంగ్రెస్‌లో దేశవ్యాప్తంగా స్టేట్ ఆఫీస్ బేరర్స్‌కు ఇవ్వబోయే ఈ జాకెట్‌ను మొదటగా తెలంగాణ మహిళా కాంగ్రెస్‌కు ఇవ్వడం గర్వకారణంగా ఉందని సునీతా రావు పేర్కొన్నారు. ఆదివారం ధర్నా కార్యక్రమంలో పాల్గొన్ననున్న స్టేట్ ఆఫీస్ బేరర్స్ కు కూడా ఈ జాకెట్లు ఇస్తామని తెలియజేశారు. ఢిల్లీలో గానీ, రాష్ట్రంలో గానీ ప్రతి ధర్నా కార్యక్రమంలో తెలంగాణ మహిళలే అత్యధికంగా పాల్గొంటున్నారని జాతీయ అధ్యక్షురాలు అల్కాలాంబ ప్రశంసించారు. భవిష్యత్తులో మహిళా కాంగ్రెస్ ప్రతిష్ట కోసం అహర్నిశలు కష్టపడతామని సునీత రావు అన్నారు.



## దుండిగల్ మున్సిపాలిటీని జిహెచ్ఎంసిలో విలీనం చేయడం అన్యాయం : బిజెపి



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 13, (తెలంగాణ దిశ)** :అనేక సమస్యలతో సతమతమవుతున్న దుండిగల్ మున్సిపాలిటీని జిహెచ్ఎంసి లో విలీనం చేయడాన్ని బిజెపి దుండిగల్‌నేతలు తీవ్రంగా ఖండించారు. శనివారం గండి మైసమ్మ లోని బిజెపి కార్యాలయంలో దుండిగల్ మున్సిపల్ బిజెపి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ దుండిగల్ మున్సిపాలిటీని మూడు డివిజన్లుగా చేసి తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ అధ్యక్షులు డాక్టర్ఎస్. మల్లారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డి. విగ్నేశ్వర చారీ, మాజీ సర్పంచ్, జిల్లా ఉపాధ్యక్షురాలు కొమ్ము మంగమ్మ, జిల్లా బీజేపీ కౌన్సిల్ సభ్యులు ఎ. మల్లేష్ యాదవ్,రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు డి. శ్యామ్ రావ్, జిల్లాకిసాన్‌మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి,మున్సిపల్ ప్రధాన కార్యదర్శులుడి. సీతారాంరెడ్డి, తురాయిభానుగౌడ్, ఉపాధ్యక్షులు ఎంబరి ఆంజనేయులు,ఎన్. రోజ, సీనియర్ నాయకులు పి మాధవరెడ్డి, ఆకుల మల్లేష్, డి ప్రభాకర్ రెడ్డి నర్సింగ్ రావు,సెంట్రింగ్ నర్సింహా, మున్సిపల్ కార్యదర్శి తలారిరాజ్ కుమార్ యువ మోర్చా నాయకులు ఎంసతీష్ బాబు, ఆకుల యశ్వంత్, చిన్నా ముదిరాజ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



